



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 178

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శనివారం 25 నవంబరు 2023


## వైసీపీ లో చేరిన జనసేన నాయకులు



**అమరావతి,కలంకౌంటర్ :** సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన తూర్పుగోదావరి జిల్లా రాజానగరం జనసేన మాజీ ఇన్‌ఛార్జ్ మేడా గురుదత్త ప్రసాద్. గురుదత్త ప్రసాద్‌తో పాటు సీఎం సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన జనసేన స్థానిక నాయకులు మండపాక శ్రీను, అడబాల సత్యనారాయణ, వడ్డి చిన్నా, నాగవరపు భానుశంకర్, వల్లేపల్లి రాజేష్, చొంగా మణికంఠ ఈ కార్యక్రమంలో పాల్గొన్న సమాచార శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా.

## విమానంలో బయల్దేరి విశాఖ చేరుకున్న పవన్ కల్యాణ్

- ఇటీవల విశాఖ ఫిషింగ్ హార్బర్ లో అగ్నిప్రమాదం
- పెద్ద సంఖ్యలో బోట్ల దగ్ధం
- రూ.50 వేల చొప్పున సాయం అందించనున్న పవన్
- హైదరాబాదులో ప్రత్యేక విమానం రద్దు... మరో విమానం ఎక్కిన పవన్

**విజయవాడ, కలంకౌంటర్ :** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఇవాళ విశాఖలో పర్యటించనున్నారు. ఇటీవల నగరంలోని ఫిషింగ్ హార్బర్ లో పెద్ద సంఖ్యలో బోట్లు దగ్ధం కాగా, బాధితులకు పవన్ కల్యాణ్ ఆర్థిక సాయం అందజేయనున్నారు. ఈ కార్యక్రమం కోసం ఆయన హైదరాబాద్ నుంచి బయల్దేరగా, సాంకేతిక లోపం కారణంగా ప్రత్యేక విమానం రద్దయింది. దాంతో పవన్ మరో విమానంలో హైదరాబాద్ నుంచి బయల్దేరి విశాఖ చేరుకున్నారు. విశాఖ ఎయిర్ పోర్టు వద్ద ఆయనకు గండి బాబ్జీ, బుద్దా నాగజగదీశ్ నేతృత్వంలో జనసేన పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. అనంతరం, పవన్ నేరుగా విశాఖ ఫిషింగ్ హార్బర్ కు బయల్దేరారు. అక్కడ అగ్నిప్రమాదంలో బోట్లు కోల్పోయిన వారికి రూ.50 వేల చొప్పున సాయం అందించనున్నారు. పవన్ రాకతో విశాఖ జనసైనికుల్లో ఉత్సాహం పొంగిపొర్లుతోంది.



## 26, 27న ప్రధాని నరేంద్ర మోడీ తిరుపతి సందర్శన-ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్




**విజయవాడ,కలంకౌంటర్ :** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈనెల 26, 27 తేదీల్లో తిరుపతి సందర్శించనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లపై శుక్రవారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి వీడియో సమావేశం ద్వారా సంబంధిత శాఖల అధికారులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడి ఈనెల 26వతేదీ సాయంత్రం వాయుసేన విమానంలో తిరుపరి విమాశ్రయానికి చేరుకుని తదుపరి తిరుమల వెళ్ళి రాత్రి బస చేస్తారన్నారు. 27వతేదీ ఉదయం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న అనంతరం తిరుపతి నుండి హైదరాబాదు బయలుదేరి వెళతారని పేర్కొన్నారు.కావున ప్రధాని పర్యటనకు సంబంధించి కట్టుదిట్టమైన విస్తృత ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లకు సంబంధించి తీసుకుంటున్న చర్యలపై వీడియో లింక్ ద్వారా పాల్గొన్న తిరుపతి జిల్లా కలక్టర్ కె.వెంకట రమణారెడ్డి,టిటిడి ఇఓ ధర్మారెడ్డి,తిరుపతి ఎస్పి పరమేశ్వర రెడ్డిలతో సిఎస్ జవహర్ రెడ్డి ఏర్పాట్లను సమీక్షించారు.ప్రధాని మోడి తిరుపతి విమానాశ్రయం నుండి తిరుమల కొండపైకి చేరుకునే రోడ్డు మార్గం వెంబడి విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే 27వ తేదీ ఉదయం తిరుమలలో స్వామి వారిని దర్శించుకునే సమయంలో వివిఐపిల పర్యటనల నిబంధనల ప్రకారం అవసరమైన పటిష్ట ఏర్పాట్లు చేయాలని టిటిడి ఇఓ ధర్మారెడ్డిని ఆయన ఆదేశించారు.ఇంకా ప్రధాని పర్యటనకు సంబంధించి వివిధ శాఖల పరంగా చేపట్టాల్సిన ఏర్పాట్లన్నిటినీ ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరకల వలవెన్, రాష్ట్ర ప్రోటోకాల్ విభాగం డైరెక్టర్ బాల సుబ్రహ్మణ్యం రెడ్డి, డిఎంఇ డా.నర్సింహం, ఐఅండ్ పిఆర్ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత పాల్గొన్నారు. ఇంకా వీడియో లింక్ ద్వారా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పుల్ని ధిక్కరిస్తూ ప్రభుత్వ కార్యాలయాల తరలింపు

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు



**గుంటూరు,కలంకౌంటర్ :** ఇక్కడే ఇల్లు కట్టుకున్నా, అమరావతినే రాజధానిగా కొనసాగిస్తానని చెప్పి జగన్ రెడ్డి గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజల్ని నమ్మించి మోసం చేశారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. ఉత్తరాంధ్రకు మకాం మారుస్తున్నా ఉత్తరాంధ్ర ప్రజల జీవితాలు మార్చేస్తా అంటూ మరోమోసానికి సిద్ధమయ్యారని, హైకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ తన నియంతృత్వ పోకడలను చాటుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన మిలీనియం టవర్స్ బలవంతంగా ఖాళీ చేయించడం జగన్ రెడ్డి పెత్తందారీ విధానాలకు నిదర్శనం. ఇక్కడి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు నాశనం చేసి ఇక్కడకు సీఎం వచ్చి ఏం సాధిస్తారు.? దాదాపు 40వేల కోట్ల విలువైన 70వేల ఎకరాల భూముల్ని ఉత్తరాంధ్రలో కబ్జా చేశారన్నారు. విశాఖలోని ప్రభుత్వ భూముల్ని తాకట్టు పెట్టి రూ.25వేల కోట్ల అప్పులు తెచ్చుకున్నారు. ఐటీ కంపెనీలను తరిమేశారు. లులూ, అదానీ డేటా సెంటర్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, కాండ్యుయెంట్ లాంటి ప్రఖ్యాత కంపెనీల పెట్టుబడులు దూరం చేశారు. ఏం ఉద్ధరిద్దామని విశాఖకు మకాం మారుస్తున్నారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. ఎన్నికల ముందు అమరావతే రాజధాని అని ప్రకటించి, అధికారంలోకి వచ్చాక భూములిచ్చిన రైతుల ఉసురు తీశారు. దాడులు చేసి, కేసులు పెట్టి, అరాచకం సృష్టించారు. ఇప్పుడు ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడానికే విశాఖకు మకాం మార్చానని చెప్పడం హాస్యాస్పదం. జగన్ రెడ్డి ఎన్ని మాయ మాటలు చెప్పినా, ఎన్ని కబుర్లు చెప్పినా నమ్మేందుకు ఉత్తరాంధ్ర ప్రజలు సిద్ధంగా లేరని గుర్తుంచుకోవాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.




## ఒక్క అవకాశం ఇవ్వండి అండగా మీ మధ్యనే ఉంటా



**మధిర, కలంకౌంటర్ :** కారు గుర్తుకు ఓటు వేసి ఒక్కసారి అవకాశం ఇవ్వండి మీ మధ్యనే ఉంటానని జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు అన్నారు. శుక్రవారం మధిర టౌన్ 4వ వార్డు నందు మున్సిపల్ చైర్మన్ మొండితోక లత జయకర్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలోనే మధిర పట్టణం అభివృద్ధి జరిగిందని మధిర పట్టణంలో వంద పడకల హాస్పిటల్ నిర్మాణం, మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం, ఇండోర్ స్టేడియం ఏర్పాటు, మధిర పట్టణ సుందరీ కారణ లాంటి ఎన్నో అభివృద్ధి పనులను పూర్తి చేసుకున్నామన్నారు. మేము చేసినా అభివృద్ధిని చూపించే ఓట్లు అడుగుతున్నామని ఎమ్మెల్యేగా బట్టి విక్రమార్క శూన్యం అన్నారు. బట్టిని గెలిపిస్తే మరో ఐదేళ్లు మధిర నియోజకవర్గం అభివృద్ధిలో కుంటుపడుతుందని, రాష్ట్రంలోనూ, మధిర నియోజకవర్గంలోనూ బిఆర్ఎస్ను గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలు ఒకసారి ఆలోచించి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.

## ఘనంగా పల్లపోతు దంపతుల వివాహా వార్షికోత్సవ వేడుకలు



**మధిర,కలంకౌంటర్ :** మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, రాజ్యలక్ష్మి పెళ్లిరోజు వేడుకలను అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి కమిటీ సభ్యుల సమక్షంలో కట్ట మైసమ్మ పోతురాజు అమ్మవార్ల సమక్షంలో చెరువు కట్ట వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన పూలమాలను దంపతులు ఇరువురు వేసుకున్న అనంతరం కేకు కటింగ్ చేశారు. ఈ సందర్భంగా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ పల్లపోతు ప్రసాదరావు మధిర సేవా సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక మందికి అనేక విధాలుగా ఉపయోగపడుతున్నారని, వారి సేవలు అభినందిస్తూ మునుముందు కాలంలో మరిన్ని సేవలు చేయాలని తెలిపారు. అనంతరం పల్లపోతు ప్రసాదరావు స్లిమ్మర్స్ అసోసియేషన్ సభ్యులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో.చల్లా సత్యం, మాచర్ల శీను , ఆదాం , ఊటుకూరు భాస్కర్ ,సాంబిరెడ్డి ,ఇన్ స్టైల్ రాము , ఎన్ఎస్ఆర్ రెడ్డి ,అంకమరావు , సుకూర్ ,గండూరు రాంబాబు ,సైదులు , వరుణ్, మైనీడి పూర్ణ ,బ్రహ్మయ్య , కొత్తూరు నరసింహ రావు , కొత్తూరు రమేష్ , కొత్తూరు శర్వానంద్ , బ్రహ్మయ్య గారు, గొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి , రవీందర్ రెడ్డి , ప్రసాద్ , తుములూరి రాజా , సముద్రల ఉపేందర్ , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీ ను ఘనంగా సన్మానించిన దేవకి





**విజయవాడ, కలంకౌంటర్ :** వాసవి సత్ర సముదాయాల ఆధ్వర్యంలో విజయవాడలో నిర్మిస్తున్న వాసవి సన్నిధి భవన సందర్శనానికి విచ్చేసిన సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు, పారిశ్రామికవేత్త,ఆర్యవైశ్య నాయకులు టీజీ వెంకటేష్ ను వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. అంతకుముందు టీజీ వెంకటేష్ కు విజయవాడ ఎయిర్పోర్ట్ లో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ వాసవి సత్ర సముదాయాల ఆధ్వర్యంలో విజయ-ంవాడలో నిర్మిస్తున్న వాసవి సన్నిధి భవనం నిర్మాణం చాలా చక్కగా ఉందని, భవన నిర్మాణం పూర్తి అయితే ఆర్యవైశ్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. దేశంలోని వాసవి సత్ర సముదాయాలు ఎంతో దినదినాభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.త్వరలో అరుణాచలంలో, అయోధ్యలో వాసవి సత్రాల నిర్మిస్తామని తెలిపారు. దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విజయవాడలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వాసవి సన్నిధిలో ఆర్యవైశ్యులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే ఆర్యవైశ్యులకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దేవకి తెలిపారు. టీజీ వెంకటేష్ భవన సందర్శనానికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. అనంతరం టీజీని ఘనంగా సన్మానించారు. అంతకుముందు సత్యనారాయణపురం నందు ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని టీజీ తో కలిసి దేవకి వెంకటేశ్వర్లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు వీరిరువును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి సత్ర సముదాయాల ఇన్కమ్ టాక్స్ అడ్వైజర్ పెనుగొండ సుబ్బరాయుడు, గౌరవాధ్యక్షులు శిద్దా నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఉప్పల భరతయ్య, కోశాధికారి తిరుమల కోటేశ్వరరావు,దర్శి వాసు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇల్లూరి లక్ష్మయ్య, కమిటీ సభ్యులు పాల్వాది మల్లికార్జున, పోకూరి గంగా రమేష్, సిఎల్ అరుణ్, ప్రభాకర్, గట్టా సుబ్బారావు, పాలకవర్గ సభ్యులు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్వా సాగులో యాంటీ మైక్రోబియల్ నిరోధకత




**పిట్టలవాని పాలెం(బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** ఆక్వా సాగులో యాంటీబయోటిక్స్ వినియోగాన్ని రైతుల పూర్తిగా తగ్గించాలని జాతీయ సుస్థిర జల కృషికేంద్రం (నాక్సా) రీజనల్ కోఆర్డినేటర్ ఎన్వీ చంద్రశేఖర్ అన్నారు. యాంటీబయాటిక్స్ వాడటం వల్ల మానవ మునుగుడికే ముప్పు వాటిల్లుతుందన్నారు . పిట్లవారిపాలెం మండలం నత్తల వారి పాలెం గ్రామంలో యాంటీ మైక్రోబియన్ రెసిస్టెన్స్ పై శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపెడ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అక్వా రైతులు అధికంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ రొయ్యలు చేపలు సాగులో వ్యాధుల నివారణకు విస్తృతంగా యాంటీబయాటిక్లు అధికంగా వాడటం జరుగుతుందన్నారు .యాంటిబియోటిక్స్ వాడకం నిరోధించే విషయంలో రైతులకు అవగాహన కలిగి ఉండాలన్నారు .బయో సెక్యూరిటీ పద్ధతులను పాటిస్తే ఆక్వా సాగు లాభసాటిగా మారుతుందన్నారు. దేశంలో సముద్రతీరప్రాంతాల్లో 16 ప్రచార సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే 10 సదస్సుల పైన నిర్వహించామన్నారు. యాంటీబయాటిక్ వాడకం ఎక్కువ శాతం తగ్గిస్తే రొయ్యలు నాణ్యత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ డాక్టర్ పి సురేష్ ,ఖాజీపాలెం పశువైద్యాధికారిని వరలక్ష్మి ,కోస్టల్ ఆక్వాధికారి టెక్నికల్ కన్సల్టెంట్ ఎం రాంప్రసాద్, స్టేట్ కోఆర్డినేటర్ నక్స జె కిరణ్ ,నాక్సా ఫీల్డ్ మేనేజర్ చెన్ను పుష్పరావు అల్లూరు మాజీ సర్పంచ్ బడుగు ప్రకాష్ ,రైతులు పాల్గొన్నారు

## గాదె పోరాటం తో దేవాలయాలలో నిత్య కైంకర్యాలు

- ధూప దీప నైవేద్యం లకు29 దేవాలయాలు



**పిట్టలవాని పాలెం(బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** ప్రతి గ్రామంలో దేవాలయాలు ప్రజల భక్తి భావాలకు అనుగుణంగా అనేక మతాలు, కులాలు కి సంబంధించి తమ నమ్మకాన్ని బట్టి పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. ఈ క్రమంలో కొన్ని చిన్న గ్రామాలలో దేవాలయాలు లో నిత్యం పూజలకు కొంత మేర ఖర్చు అవుతుంది. కానీ కొందరు దాతలు కొన్ని గ్రామాలలో సహకారాన్ని అందిస్తూఉంటారు. కొన్ని గ్రామాలలో ఎంతో కష్టం మీద భగవంతునికి తమ శక్తి కొలది పూజలు నిర్వహిస్తూ ఉంటారు. కొన్ని దేవాలయాలు ప్రభుత్వం క్రింద ఉండటం తో వాటికి ఆదాయ వనరులు ఉండటం వలన అక్కడ జరిగే కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా నడిచిపోతాయి.ఇది ఇలా ఉంటే ధూప దీప నైవేద్యం క్రింద ప్రభుత్వం నుండి లభించే సహకారం గత ప్రభుత్వాలు సుమారు33 దేవాలయాలకు నిలిపివేశాయి. అప్పటి నుండి మాజీ మంత్రి వర్యులు గాదె వెంకట రెడ్డి ప్రభుత్వం నుండి ఆగిన లబ్ది మరల యదావిధిగా కొనసాగించడానికి ఎంతో కృషి చేసారు. ఆయన కృషి ఫలితం గా29 దేవాలయాలకు ధూప దీప నైవేద్యం క్రింద ప్రభుత్వంఅందించే సహకారం పునరుద్ధరణ చేశారు. తెలుగుదేశం పార్టీ హయం లో ఆగితే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో సానుకూలత లభించి చిన్న దేవాలయాలు కూడా నిత్యం పూజాది క్రతువులతో దేదీప్య మానంగా విరాజిల్ల బోతున్నాయి. దీనికి సంబంధించి ఆరునెలల క్రితం11దేవాల యాలు, ఇప్పుడు 18 దేవాలయాలు ఈ అవకాశాన్ని సద్వినియో గించుకోవటానికి సిద్ధంగా ఉన్నాయి. వీటిలో బాపట్ల మండలంలో వెదుళ్ళపల్లి గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం ,వెంకటరంగాపురంలోని శ్రీరామ మందిరం, మచ్చావారిపాలెం గ్రామంలోని శ్రీరామ మందిరం, మున్నం వారి పాలెం లోని శ్రీ లక్ష్మి తిరుపతమ్మ దేవస్థానం, కర్లపాలెం మండలంలోని పాపిరెడ్డి పాలెం లోని శ్రీరామ మందిరం, దిండు వారి పాలెం లోని శ్రీ రామ మందిరం ,తుమ్మలపల్లి లోని శ్రీ రామ మందిరం ,నర్రావారిపాలెం లోని శ్రీరామ మందిరం ,నక్కల వారి పాలెం లోని శ్రీరామ మందిరం ,కర్లపాలెం పరిధిలోని బంగారు రెడ్డి పాలెం లోని శ్రీ కోదండ రామాలయం, పిట్టల వారి పాలెం మండలంలోని రెడ్ల పాలెం లోని శ్రీరామ మందిరం ,దేగల వారి పాలెం లోని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం, పరిశావారిపాలెం లోని శ్రీరామ మందిరం, అల్లూరు రెడ్ల పాలెం లోని శ్రీరామ మందిరం, పిట్టల వారి పాలెం గ్రామంలోని శ్రీరామ మందిరం, కొత్తపాలెం లోని శ్రీ రామచంద్ర మందిరం, ఖాజీపాలెం పరిధిలోని కప్పల వారి పాలెం లో శ్రీ రామ మందిరం ధూప దీప నైవేద్యాలు కింద మంజూరయ్యాయని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 23వ తేదీన జీవోను ప్రచురించారు. దీంతో నియోజకవర్గ స్థాయిలో ప్రతి గ్రామంలోనూ దేవాలయాలు నిత్యం కైకర్యాలతో విరాజ ఎల్లబోతున్నాయి. ఇందుకోసం కృషి చేసిన మాజీ మంత్రివర్యులు గాది వెంకటరెడ్డికి నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా ప్రజాప్రభుత్వం అంటే వైసిపి ప్రభుత్వం అని ప్రజల్లో చర్చలు మొదలయ్యాయి.

## ఎన్.ఎం.ఎం.ఎస్ మోడల్ గ్రాండ్ టెస్ట్




**పిట్టలవాని పాలెం(బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** కర్లపాలెం మండలం యాజలి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శుక్రవార ఎన్.ఎం.ఎం.ఎస్ మోడల్ గ్రాండ్ టెస్ట్ ఎస్ టి యు బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పరీక్షకు బాపట్ల జిల్లాలోని వివిధ మండలాల నుంచి 500 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరైనారు. మొదటి స్థానంలో లావణ్య జడ్పీహెచ్ఎస్ వాడరేవు, రెండవ స్థానంలో వైష్ణ వి జెడ్పిహెచ్ఎస్ నిజాంపట్నం, మూడవ స్థానంలో చైత్ర పూర్ణి మా జడ్పీహెచ్ఎస్ చెరుకుపల్లి ఉత్తమ ఫలితాలు సాధించారు.. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బాపట్ల జిల్లా ఉప విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు నగదు బహుమతి, ప్రశంసా పత్రం, మెమెంటు బహుకరించారు.. డిసెంబర్ 3న జరుగబోయే ఎన్ఎంఎంఎస్ పరీక్షను విద్యార్థులందరూ చక్కగా రాసి మంచి ఫలితాలను రాబట్టాలనిఅన్నారు.రాష్ట్రం లోనే బాపట్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా పరీక్షకు సిద్దం కావాలని విద్యార్థులకు సందేశం ఇచ్చారు .ఎస్ టి యు నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో మేలు చేసేదిలా ఉందని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాన్ని అభినందించారు..బాపట్ల జిల్లా విద్యాశా క సీఎంఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని విద్యార్థులకు సూచన చేశారు. పరీక్ష నిర్వహణలో అనేక మండలాల నుంచి ఉపాధ్యాయులు వారి విద్యార్థులను తీసుకురావటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల విద్యాశాఖ అధికారి విజయ శ్రీ , జిల్లా పరిషత్ హై స్కూల్ యాజలి ప్రధానోపాధ్యాయురాలు జి. రమాదేవి , బాపట్ల జిల్లా ఎస్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బడుగు శ్రీనివాస్, గుడివాడ అమరనాథ్, పరీక్ష పేపర్ రూపకర్త బి ప్రసాద్, ఉపాధ్యాయ వాణీ కన్వీనర పివి నాగరాజు, జిల్లా మైనార్టీ కన్వీనర్ నూర్ భాషా సుభాని, జిల్లా ఉపాధ్యక్షులు బొం వెంకటేశ్వర్లు,చందా నరసింహారావు, పరిశుద్ధరావు, గుడారంకయ్య, శివయ్య ,వెంకట సుబ్బారావు, రేపు వెంకటేశ్వరరావు, అనిల్ కుమార్ తదితర ఉపాధ్యాయులు ఎస్ టి యు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ అంకమ్మతల్లికి అభిషేకం, పల్లకీ సేవ





**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు గ్రామ దేవత,ఆధిపరాశక్తి, భక్తులు కోరిన కోర్కెలు నెరవేర్చే కొంగు బంగారమైన శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి ప్రతి శుక్రవారం నిర్వహించే అభిషేకం,పల్లకి సేవ ఎంతో వైభవంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి, అమ్మవారిని కన్నుల పండుగగా అలంకరించారు. దారుగుమల్లి వెంకట నర్సారెడ్డి దంపతులు, చీదెండ్ల శ్రీనివాసులు దంపతులు, ఉప్పుటూరి శ్రీనివాసులు దంపతులు అభిషేకంలోపాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి పల్లకి సేవ మేళ తాళాలతో వైభవంగా నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు, మాల ధారణ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు అందజేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పి టి ఆర్



**పొన్నలూరు,కలంకౌంటర్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు నాయకత్వంలో పొన్నలూరు మండలం కోటపాడు సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం జరిగింది. కోటపాడు సచివాలయం లో సుమారుగా రూపాయలు ఖర్చు పెట్టి 17కోట్ల 30 లక్షల 90 వేల 887 రూపాయలుసీఎం జగన్ మోహన్ రెడ్డి సచివాలయం – వాలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ నవరత్న పథకాలు అందించిన విధానాన్ని వివరించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి లబ్ధి పట్టిక (బోర్డ్ ) ను ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటి రెడ్డి, జేసీ ఎస్ మండల కన్వీనర్ తిరుపతి రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పల్నాటి వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ నాలి బ్రహ్మయ్య, వెంపాడు సర్పంచి రవి, నవ్వులూరి మధు,కోటపాడు నాయకులు నారపరెడ్డి మహేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వై వెంకటేశ్వర్లు, గృహ సారధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,నాయకులు పాల్గొన్నారు.

## ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబుపై తొందరపాటు చర్యలొద్దు: ఏపీ హైకోర్టు

**వెలగపూడి ,కలంకౌంటర్ :** ఐఆర్ఆర్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు ముందస్తు బెయిల్పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. ఈనెల 29కి విచారణను కోర్టు వాయిదా వేసింది. కేసులో తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు చంద్రబాబుపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఇసుక పాలసీ కేసులో చంద్రబాబు వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లో సైతం హైకోర్టులో విచారణ ఈనెల 30కి వాయిదా పడింది.

## కన్నులపండుగగా శ్రీ అయ్యప్ప స్వామి నగరోత్సవం





**కందుకూరు,కలంకౌంటర్ :** శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక మాస వైభవ్నవాల్లో భాగంగా శుక్రవారం అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకం విశేష పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీ గణపతి హెూమం, శ్రీ ధర్మశాస్త్ర,శ్రీ మృత్యుంజయ, రుద్ర హెూమాలు భాస్కర శాస్త్రీచే శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అన్నప్రసాద వినియోగం జరిగింది. సాయంత్రం అంగరంగ వైభవంగా, మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో, కన్నుల పండుగ బ్రాహ్మణ కాక వారిచే కోలాటం, తాడేపల్లిగూడెం వారిచే కాంతారా సాంస్కృతిక కార్యక్రమాలతో శ్రీ అయ్యప్ప స్వామి నగర ఉత్సవం నిర్వహించారు. ఇంటింటి వద్ద స్వామివారికి భక్తులు హారతి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు కాటా చెంచురామయ్య, నల్లబోతుల మురళి, దాసరి శ్రీనివాసులు, ఉన్నం వీరస్వామి, ఇస్కాల వెంకట నరసింహం, మాదాల వెంకటేశ్వర్లు, అయ్యప్ప స్వామి భక్తులు, మాలధారణ స్వాములు నగర ఉత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ ను దర్శించుకున్న దేవకి





**విజయవాడ, కలంకౌంటర్ :** వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు శుక్రవారం శ్రీ దుర్గా మల్లేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దేవకి వెంకటేశ్వర్లు కు తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రం, వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్తీక మాసంలో శుక్రవారం రోజున కనకదుర్గమును దర్శించుకోవడం ఎంతో అదృష్టం గా భావిస్తున్నానని అన్నారు. అమ్మవారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆలయ ఈవో కెఎస్ రామారావు తో దేవకీ ముచ్చటించారు. గతంలో శ్రీశైలంలో ఈవోగా ఆలయాన్ని అభివృద్ధి చేశారని, అదేవిధంగా శ్రీ దుర్గా మల్లేశ్వరి స్వామి ఆలయ ఈవో గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే వచ్చిన దసరా బ్రహ్మోత్సవాలను భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వైభవంగా నిర్వహించిన ఘనత ఈవో రామారావు దని దేవకి కొనియాడారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ పిఆర్ఓ ప్రసాద్, హరీష్, సుధాకర్,సురేష్, శ్రీకాంత్, వర్మ, గోపాలకృష్ణతదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లు నందిని విక్రమార్క







**మధిర,కలంకౌంటర్ :** మధిర పట్టణంలో శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం జరిగిన శివ రామకృష్ణ, మౌనికా వివాహ వేడుకల్లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అలాగే మధిర పట్టణంలో మార్కెట్ యార్డ్ నందు చిలువేరు సాంబశివరావు కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంసెట్టి కిషోర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షతన దారా బాలరాజు, చిలువేరు బుచ్చి రామయ్య కాంగ్రెస్ నాయకులు మొండి తోక సుధాకర్, షేక్ జహంగీర్, బండారి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధులు,పేదల మధ్య పువ్వాడి వెంకటేశ్వర్లు దంపతుల పెళ్లిరోజు వేడుకలు



**కందుకూరు,కలంకౌంటర్ :** ఆకలితో ఉన్న వారి ఆకలి తీరుద్దాం వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో మానవసేవే మాధవసేవ అంటూ నిరంతరం పేదవారి ఆకలి తీర్చే దిశగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పువ్వాడి వెంకటేశ్వర్లు, సుమలత (కామాక్షి కావ్య ప్రొవిజన్స్) దంపతుల పెళ్ళి రోజు సందర్భంగా వారి సహకారంతో కందుకూరు పట్టణ వీధుల్లో తిరుగుతూ ఉండే యాచకులకు మధ్యాహ్న భోజనం ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. మధిర ఆదరణ అనాధ వృద్ధాశ్రమంలో ఉన్న వారికి మధ్యాహ్న భోజనం, నూతన వస్త్రములు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవాహృదయ రవ్వా శ్రీనివాసులు (ఎల్ ఐ సి ఏజెంట్), చీదెళ్ల కృష్ణ (మణికంఠ గార్మెంట్స్) పాల్గొన్నారు.

## కామాక్షి అమ్మవారికి వైభవంగా పుష్పయాగం



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణల నందు ఉన్న కామాక్షి సహిత మల్లికార్జున ఆలయంలో కామాక్షి అమ్మవారికి కార్తీక మాసం సందర్భంగా పుష్ప యాగం కనుల పండగ నిర్వహించారు. ఉదయం మల్లికార్జున స్వామి కి ఆలయ అర్చకులు పున్నమాచార్యులు అభిషేకం నిర్వహించారు. కామాక్షి అమ్మవారికివిశేష పూజలు,వివిధ రకాల పూలతో పుష్పయాగం నిర్వహించారు. మహిళా భక్తులు శ్రీ లలితా సహస్ర పారాయణం నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇస్కాల వారి కుటుంబ సభ్యులు, శ్రీ అయ్యప్ప సేవా సంఘం సభ్యులు, మాల ధారణస్వాములు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# నేత్రపర్వంగా పాండురంగని రథోత్సవం





















**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం చిలకలపూడి లో కొలువై ఉన్న పాండురంగ స్వామి రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. కార్తీకమాసోత్సవాల లో భాగంగా శుక్రవారం రథోత్సవం నిర్వహించారు. రుక్మిణి సమేత పాండురంగ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త చలమలశెట్టి నరసింహారావు రథోత్సవాన్ని ప్రారంభించారు. బ్యాండ్ మేళాలు, భజనలు, కోలాటాలు, బేతాళ నృత్యాల మధ్య సాగిన ఈ రథోత్సవంలో నగర మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, వైసీపీ యూత్ విభాగం జోనల్ ఇంచార్జి పేర్ని కిట్టు,డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, మున్సిపల్ మాజీ చైర్మన్ సలార్ దాదా, జనసేన పార్టీ ఇంచార్జి బండి రామకృష్ణ, కార్పొరేటర్లు,నగర ప్రముఖులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## ఏ ఎం ఆర్ పై వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణ లో శుక్రవారం మండల వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ సౌందర్యల ఆధ్వర్యంలో యాంటీ మైక్రో బయాల్ రెసిస్టెన్స్ పై వైద్య సిబ్బంది కి ,ఫీల్డ్ స్టాఫ్ కి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యా ధికారులు డాక్టర్ పవన్ డాక్టర్ సౌందర్యలు మాట్లాడుతూ మిస్ యూజు ఆఫ్ యాంటీబయోటిక్ అలాగే సక్రమ పద్ధతులలో మందులు వాడకపో వడం, డ్యూరేషన్ కి మించి మందులు వాడడం వలన యాంటీ మైక్రోబాల్ రెసిడెన్స్ తగ్గిపోతుందని వివరించారు. ప్రతి ఏడాది ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 18 నుండి 24వ తేదీ వరకు ఏ.ఎం.ఆర్ కార్యక్రమాలపై అవగాహన జరుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఫీల్డ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలలో పాల్గొని ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు



**తిరువూరు,కలంకౌంటర్ :** తిరువూరు సత్యసాయి సేవా సమితి వారు జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పాల్గొని ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు పొందిన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల చిట్టేల విద్యార్థినులు బీరెల్లిలక్ష్మి, గల్లా వర్షిత, వై ఉమామహేశ్వరిలకు విద్యాశాఖ అధికారి శ్యాంసుందర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వి యన్ ప్రసాద్.

# వివాహా వేడుకకు సీఎం జగన్



**విజయవాడ,కలంకౌంటర్ :** సీఎం స్పెషల్ సీఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య, డాక్టర్ మన్నం మాలకొండయ్య ఐపీఎస్ (రిటైర్డ్)ల కుమారుడి వివాహా వేడుకకు హాజరైన సీఎం వైఎస్ జగన్ పోరంకి ఎమ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వేడుకలో వరుడు శ్రీధర్, వధువు అహల్యలను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి.







# చాగల్లు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో హెూం మంత్రి తానేటి వనిత

–కొవ్వూరు,కలంకౌంటర్ :

# ఆడపిల్లలు చదవాలి.. ఉన్నతంగా ఎదగాలి

● బందరు ఆర్టీవో వాణి





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మారుతున్న కాలానుగుణంగా ప్రతి ఒక్క మహిళ చదువుకుని సమాజంలో ఉన్నతంగా ఎదగాలని బందరు ఆర్డి ఓ ఎం. వాణి అన్నారు. స్థానిక పరాసుపేట సెంటర్లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న ఉచిత బాలికల హాస్టల్ లో లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సేవా కార్యక్రమంలో అర్.డి. ఒ. ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో వాణి మాట్లాడుతూ మహిళలు ఆత్మస్థైర్యంతో ఉండాలని, చదువుకొని ఎదగాలని అన్నారు. ప్రభుత్వపరంగా మహిళల కోసం అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. నేటి సమాజ పరిస్థితులు దృష్ట్యా మహిళలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ కన్వీనర్,అడ్వకేట్,మానవత సంస్థ గౌరవ సలహాదారులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ రిటైర్డ్ ఎలక్ట్రికల్ లైన్ మెన్ లంకిశెట్టి దుర్గా వెంకట సాయి ప్రసాద్ నిర్మల కుమారిల కుమార్తె దివంగత ప్రవీణ 13వ జయంతి పురస్కరించుకొని 10 వేల రూపాయల విలువ గల బియ్యం, వంట సామాన్లు, నూతన వస్త్రాలను అందించడం జరిగిందని తెలియజేశారు. మానవతా సహాయ సంస్థ ఇతర సంస్థలకు ఆదర్శప్రాయం అని బాలాజీ అన్నారు. దాతృత్వం కలిగిన మచిలీపట్నంలో పెద్దలు ఒకే వేదిక పైకి వచ్చి హాస్టల్ నిర్వహణకు సహకరించడం అభినందనీయమని బాలాజీ అన్నారు. స్టార్ కాలేజీ ఫౌండర్ డైరెక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన విద్యాపరమైన సహాయాన్ని అందిస్తానని తెలియజేశారు. మానవతా సంస్థ అధ్యక్షులు సాయి ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాగిత శంకర సాంబశివరావు విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదో వార్డు కార్పొరేటర్ వాణి, 15వ వార్డు మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ మానవతా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఉల్లి రంగారావు,సంస్థ సభ్యులు, లంకిశెట్టి నాగ రామకృష్ణ, న్యాయవాదులుకమ్మిలి విజయకుమార్,సువర్ణ రాజు ,రిటైర్డ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భోగరాజు పట్టాభి శతజయంతి వేడుకలు

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకులు స్వాతంత్ర సమరయోధులు భోగరాజు పట్టాభి సీతారామయ్య శతజయంతి సందర్భంగా శుక్రవారం జడ్పీ సెంటర్ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి మంజూరు చేసిన 40 కోట్ల రూపాయలు నిరుపయోగం కాకుండా తక్షణమే మచిలీపట్నంలో పట్టాభి స్మారక భవనాన్ని నిర్మించాలని వక్తలు డిమాండ్ చేశారు బిల్డింగ్ నిర్మాణానికి కార్పొరేషన్ పరంగా అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణ గౌరవ అధ్యక్షులు రామకృష్ణ డాక్టర్ బృందావనం ధనవంత్రి ఆచార్య అధ్యక్షులు సోడిశెట్టి బాలాజీ రావు, ఉపాధ్యక్షులు లంకి శెట్టి బాలాజీ, కార్యదర్శి మాదివాడ నరసింహారావు, పుప్పాల ప్రసాద్ వింజమూరి శివరాం



వి.ఎస్ సత్యనారాయణ, శర్మ, గంటా సురేష్ తదితరులు పాల్గొన్నారు

# పట్టాభి జయంతి వేడుకలు







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు, స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య జయంతిని పురస్కరించుకుని మచిలీపట్నం జడ్పీ సెంటర్ వద్ద స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య కాంస్య విగ్రహం వద్ద ఆ మహనీయుని స్మరించుకుంటూ ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించిన మాజీ మంత్రి,పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర , మాజీ పార్లమెంట్ సభ్యులు, కొనకళ్ళ నారాయణరావు ,మాజి డిప్యూటీ స్పీకర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ , మచిలీపట్నం పార్లమెంట్ జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ , జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్, బండి రామకృష్ణ , తెలుగుదేశం పార్టీ నాయకులు & జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన హెూంమంత్రి తానేటి వనిత





**కొవ్వూరు,కలంకౌంటర్ :** చాగల్లు మండలం నెలటూరు గ్రామంలో వేంచేసిన శ్రీ సీతారామ రమ సత్యనారాయణ స్వామి వారి దేవాలయాన్ని రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత సందర్శించారు. ఆలయ చైర్మన్ తాళ్లూరి మాధవ్ వెంకట కృష్ణ ఆధ్వర్యంలో హెూంమంత్రికి ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ఆనంతరం స్వామి వారి దర్శనం చేసుకున్నారు. శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్వామి వారి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధన హెూం మంత్రి పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.




Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com